# రష్యా పేరు చెప్పి కిర్గిజ్‌స్థాన్ పంపిన ఏజెంట్లు

- మోసపోయిన సిద్దిపేట వాసి
- ప్రభుత్వాన్ని వేకుంటున్న భార్య, తల్లి

**ఈ మీడియా ,ఆగస్టు 8,సిద్దిపేట :**
రష్యాకి పంపిస్తామన్న ఏజెంట్ మాటలు నమ్మిన దుబ్బాక యువకుడు మోసపోయాడు. కిర్గిజ్?స్థాన్ చేరుకొని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, తనను భారత దేశానికి పంపించాలని వేడుకుంటున్నాడు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని బల్వంతాపూర్ గ్రామానికి చెందిన సౌడు వరవ్వ కుమారుడు రజనీకాంత్? జేసీబీ, డోజర్ వాహనాల డ్రైవర్?గా పని చేసేవాడు. అతనికి భార్య, నాలుగేళ్ల లోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. గల్ఫ్ దేశానికి వెళ్లి అక్కడ పని చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అనుకున్నాడు. అందుకు మూడేళ్ల కిందట తనను మలేసియా పంపిన రాజన్న సిరిసిల్ల జిల్లా సారంపల్లికి చెందిన ఏజెంట్లు తండ్రి, కుమారులైన మహబూబ్?, అన్వర్?లను కలిశాడు. గల్ఫ్? దేశంలో ఏదైనా ఉపాధి ఉంటే చెప్పమని అడిగాడు. అందుకు



వారు రష్యాలో సెంట్రింగ్ దాంట్లో బాగా ఉపాధి ఉంటుందని చెప్పగా, ఆ పనిలో తనను చేర్పించమని అప్పు చేసి వారికి రూ. 2. 10లక్షలు ఇచ్చాడు.

**ఆరోగ్యం బాలేకున్నా కుదరదని చెప్పి మరీ**
జులై మొదటి వారంలో బోరు బాగు చేస్తుండగా కేసింగ్ వైపు అతడి దవడకు బలంగా తాకి, రెండు ఎముకలు విరిగాయి. చికిత్స చేయించుకుంటున్న క్రమంలో రష్యాకు పాస్?పోర్టు, వీసా, టికెట్లు వచ్చాయని ఏజెంట్లు చెప్పారు. ఈ పరిస్థితుల్లో వెళ్లలేను అని చెప్పినా ఏజెంట్లు అంగీకరించలేదు. తగ్గిన తర్వాత వెళ్తానని చెప్పినా వినిపించుకోలేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో ఒప్పుకొన్నాడు. రష్యాకి విమానం అని చెప్పి, ముంబయి ద్వారా జులై 15న కిర్గిజ్‌స్థాన్ ఎక్కించారు. సెంట్రింగ్ పని కాకుండా, స్టీల్ రాడ్లు, సిమెంట్ సంచులు మోసే పనులు అప్పజెప్పారు. రజనీకాంత్?? నుంచి పాస్‌పోర్టు, వీసా లాక్కున్నారు. వెళ్లిన మూడు రోజులకే తీవ్ర బరువులు ఎత్తడంతో, దవడకు వేసిన కుట్ల నుంచి రక్తస్రావం కావడం ప్రారంభమయింది. తీవ్ర వాపుతో పాటు ఇన్‌ఫెక్షన్ సోకి, అనారోగ్యం పాలయ్యాడు.

**రూ.70వేలు చెల్లిస్తేనే తిరిగి పంపిస్తాం**
తన ఆరోగ్యం బాలేదని, ఇండియా పంపించాలని వేడుకున్నా వినిపించుకోలేదు. కంపెనీ ఆవరణలోనే బంధించారు. తనను ఇంటికి పంపించడం లేదని, పస్తులు ఉంచుతున్నారని ఇంటికి ఫోన్ చేసి వాపోయాడు. దీంతో బాధితుడి తల్లి వరవ్వ మెదక్ ఎంపీ రఘునందన్?రావుని కలిసి గోడు వెళ్లబోసుకుంది. ఈ విషయమై గత నెల 30న మెదక్ ఎంపీ, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. తమకు రూ. 70 వేలు చెల్లిస్తే పాస్‌పోర్టు, వీసా తిరిగిస్తామని కిర్గిజ్‌స్థాన్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం తమ వద్ద చిల్లిగవ్వ లేదని, ప్రభుత్వం సాయం చేయాలని రజనీకాంత్ తల్లి, భార్య వేడుకుంటున్నారు.

**ఉద్యోగాలంటే నమ్మకండి**
డబ్బులిస్తే విదేశాల్లో ఉద్యోగాలిపిస్తామంటే నమ్మొద్దని పోలీసులు చెబుతున్నారు. విదేశాల్లో అని చెప్పి వేరే చోట్లకు పింపిస్తున్నారన్నారు. అక్కడ వారికి తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. అక్కడికి వెళ్లి మోసపోతున్నారని తెలిసి మనో వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా కేసులు పెరుగుతున్నాయని చెప్పారు.

## మంత్రి సహకారంతో మార్కెట్ యార్డ్‌ని అభివృద్ధి

- చైర్మన్ ఎండి రహిమతుల్లా

**టీ మీడియా ,ఆగస్టు 8, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులతో సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నామని చైర్మన్ ఎండి రహిమతుల్లా అన్నారు. ఆత్మకూరులోని మార్కెట్ యార్డులో చైర్మన్ రహమతుల్లా వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మొదటి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సభ్యులు ఒకరినొకరు పరిచయ కార్యక్రమం అనంతరం మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం చేపట్టబోయే పనులను తదుపరి కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రివర్యుల సహకారంతో మార్కెట్ యార్డు నూతన భవన నిర్మాణం అలాగే మార్కెట్ యార్డు ముందు షాపింగ్ కాంప్లెక్స్ మరియు మార్చేంట్ నూతన భవనం నిర్మాణం, అలాగే వే బ్రిడ్జి మరమ్మత్తులు తదితర విషయాలు కులంకుశం గా చర్చించి తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎండి రహమతుల్లా, వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి, సభ్యులు ఎన్ వెంకటయ్య, ఎం నరేష్, టీ మణెమ్మ, ఎన్ సత్తెన్న, ఎస్ శ్యామ్ కుమార్, టి రవికాంత్, డి మోహన్, ఎం కమలాకర్ గౌడ్, ఎం అరవింద్ రెడ్డి, పి విష్ణు, టి రాజులతోపాటు సిబ్బంది పాల్గొన్నారు. ఆత్మకూర్ మార్కెట్ కమిటీ అభివృద్ధి ధ్యేయంగా రైతుల శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు వెళతానని ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ రామతుల్లా అన్నారు.

## ఖాళీ స్థలం ఉన్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలే

- దివ్యాంగుల కుటుంబం ఆవేదన

**టీ మీడియా, ఆగస్టు 8, అమరచింత:**




ఖాళీ స్థలము ఉన్నా కూడా తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని అమరచింత మునిసిపాలిటీ ఎనిమిదవ వార్డుకు చెందిన ఆలియా, కిషన్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆ కుటుంబాన్ని కలిశారు. ఖాళీ స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు వస్తుందని దరఖాస్తు చేశామని అయినప్పటికీ తమకు ఇల్లు మంజూరు కాలేదని హాలియా దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా కుతుబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని 4000 ఆసరా పించను వికలాంగులకు 6000 ఇస్తామని ప్రకటనలు గుప్పిస్తూ ఆచరణలో మాత్రం ఇలాంటి వారికి ఇండ్లు పింఛన్లు మంజూరు చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపాలిటీ కేంద్రంలో అర్హులైన వారు చాలామంది ఉన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు వార్డుల్లో తిరిగి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఈ విషయంలో అధికారులు పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తావని ఆయన హెచ్చరించారు.

## ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో రాఖీ సందడి

**టీ మీడియా,ఆగస్టు 8,రామగుండం క్రైమ్:**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో రాఖీ పండుగను శుక్రవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది,పోలీస్ సహచరులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటారు. సోదరి % – %సోదరుల మధ్య బంధాన్ని ప్రతిబింబించే ఈ పర్వదినాన్ని అందరూ ఉత్సాహంగా జరుపుకున్నారు. పరస్పర గౌరవం,విశ్వాసానికి ఇది చిహ్నమని భావిస్తూ,సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "రాఖీ పండుగ మనమంతా ఒక కుటుంబంలా కలిసి ఉండాలన్న సందేశాన్ని ఇస్తోంది. ఇది స్నేహబంధాన్ని మరింత బలపరుస్తుంది" అని చెప్పారు.

## వరలక్ష్మీ వ్రతం-రాఖీ పండుగ వేడుకలు

**టీ మీడియా,ఆగస్టు 8,రామగుండం ప్రతినిధి :**



గోదావరిఖని సప్తగిరి కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం,రాఖీ పండుగలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ పూలతో, రంగవల్లులతో అలంకరించబడింది. విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో హాజరై పండుగ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీలు కట్టి, మిఠాయిలు పంచుకున్నారు. వరలక్ష్మీ వ్రతం పూజలో విద్యార్థులు భక్తితో పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. పండుగల ప్రాముఖ్యతపై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ...మన సంప్రదాయాలు, సంస్కృతి తరతరాలకి చేరవేయడం అందరి బాధ్యత. ఇలాంటి పండుగలు ఐక్యత, ప్రేమాభిమానాలను పెంపొందిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి,డీన్ వెంకటస్వామి,ఇన్‌ఛార్జీలు అనిల్,తస్లీం,స్వప్న పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఉత్సాహం, నవ్వులు,ఆనంద కిలకిలాలు పాఠశాల ప్రాంగణం అంతా మారుమ్రోగించాయి. ఈ వేడుకలు అందరి హృదయాలను హత్తుకున్నాయి.



## పండుగల సాయన్న జయంతి

**టీ మీడియా ,ఆగస్టు 7, ఆత్మకురు:**
ఆత్మకూరు పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో దొరలను దేశ్ ముఖ్ లను ఎదిరించి వాళ్లు దోచుకున్న ప్రజల సొమ్మును గుంజుకొచ్చి ప్రజలకు పంచిపెట్టిన మహోన్నత వ్యక్తి ముదిరాజ్ ముద్దుబిడ్డ తెలంగాణ రాబిన్ హుడ్ అని, నిజాం నిరంకుశత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొని, సాయుధ పోరాటంలో బహుజన సామ్రాజ్య వ్యవస్థ కు కృషి చేసిన ప్రజా వీరుడు అని ముదిరాజ్ సోదరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షుడు అశ్విన్ కుమార్, నాగరాజు, వాకిటి రాజు గోవర్ధన్, వాకిటి రవి, పిట్టల శీను, బుచ్చన్న, విజయ్, హోటల్ మహేష్, పోషన్న కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరత రైతులు పరేషాన్

**టీ మీడియా, ఆగస్టు 8 ,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని పిఏసిఎస్ లో వివిధ గ్రామల రైతులు ఆధార్ కార్డులను రెండు రోజుల ముందే అధికారులకు అందజేసిన యూరియా ఇవ్వలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఆధార్ కార్డు కు రెండు యూరియా బస్తాలు ఇస్తున్నారని, అవి తమకు సరిపోవని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని రైతుల జీవితాలతో చలగాటమాడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



## కురుమూర్తి స్వామికి పవిత్ర ఉత్సవాలు

**టీ మీడియా, ఆగస్టు 8 ,చిన్న చింతకుంట:**
శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మపురం గ్రామం శ్రావణమాసం పురస్కరించుకొని ఈరోజు పవిత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది 108 అంశాలతో పంచామృత అభిషేకం మరియు స్వామి వారికి ద్వార పాలకులకు, ఆల్వార్లకు అభిషేకం జరిగింది మరియు శ్రీ స్వామి వారికి పవిత్ర మాలలతో ప్రత్యేక అలంకరణ చేసినారు తధానంతరం యాగశాల మండపంలో పూర్ణాహుతి హోమం నిర్వహించడం జరిగింది ఆలయ అర్చకులు శ్రీ స్వామి వారికి పవిత్ర ఉత్సవాలు శాస్త్రంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం పవిత్ర మాలలు శ్రీ స్వామివారికి బత్తుల బాలరాజు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఆలయ అర్చకులు వెంకటయ్య సత్యనారాయణ,అనంత విజయ్,శ్రీనివాసులు మరియు పాలకమండల్ సభ్యులు భాస్కరాచారి నాగరాజు బాదం వెంకటేశ్వర్లు కమలాకర్ భక్తులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా ఆస్పత్రులు

- పట్టించుకోని అధికారులుఅధికారులు
- ఏదైనా జరిగినప్పుడు తూతూ మంత్రంగా చర్యలు

**టీ మీడియా ,ఆగస్టు 8 ,అనంతపురం :**
కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లకు అనుమతులు లేకున్నా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. తరచూ తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. అనంతపురం జిల్లాలో పుట్టగొడుగుల్లా ప్రైవేటు వైద్యశాలలు, ల్యాబ్, స్కానింగ్ కేంద్రాలు వెలుస్తున్నాయి. ఈ కార్యకలాపాలకు సంబంధించి నిబంధనలు ఏమైనా పాటిస్తున్నారా? లేదా? అని తేల్చాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలంటున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎవరికైనా వైద్యం వికటించి మృతి చెందిన సందర్భాల్లో వారి బంధువులు ఆందోళనలకు దిగినప్పుడు డీఎంహెచ్‌వో మరియు వైద్యశాఖ సిబ్బంది వచ్చి విచారణ చేస్తున్నారు. షోకాజ్ నోటీసు ఇవ్వటం, సమస్య తీవ్రత ఉంటే ఆసుపత్రిని సీజ్ చేయటం, కొన్ని రోజులకు తిరిగి ప్రారంభించుకునేందుకు అనుమతులు ఇవ్వడం నిత్యకృత్యంగా మారింది.

**ప్రైవేటు వైద్యశాలల దందా**
ఈనెల 3వ తేదీన అనంతపురంలోని రామచంద్రనగర్‌లో ఉన్న శ్రీకృప మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో బుక్కరాయసముద్రం మండలం చెదుల్లా గ్రామానికి చెందిన గర్భిణి రాధికకు వైద్యుడు రమణానాయక్ చేసిన వైద్యం వికటించి మృతి చెందింది. దీనికి సంబంధించి సదరు వైద్యశాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అధికారులు ప్రకటించటం గమనార్హం. అనంతరం సదరు ఆసుపత్రిని సీజ్ చేశారు. సదరు వైద్యుడు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జనరల్ సర్జన్ కావడం విశేషం.

**పేరొకరిది - వైద్యం ఇంకొకరిది**
గతంలో రమణానాయక్ లావణ్య ప్రైవేటు ఆసుపత్రి నిర్వహించేవారు. గతేడాది సెప్టెంబరులో కూడేరు మండలానికి చెందిన రాధమ్మకు చేసిన శస్త్రచికిత్స వికటించి మృతి చెందింది. దీంతో మృతురాలి బంధువులు ధర్నా చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో వెళ్లి పరిశీలించగా క్లినిక్ నిర్వహించడానికే అనుమతి ఉందనీ, శస్త్రచికిత్స చేసి నిబంధనలను ఉల్లంఘించారని ఆసుపత్రిని సీజ్ చేశారు. ఆ తర్వాత రమణానాయక్‌పై తగిన చర్యలు తీసుకోవాలని విచారణ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ తతంగం కొనసాగుతుండగానే రమణానాయక్ ఆసుపత్రి పేరు మార్చుకుని వైద్యసేవలు అందించటం ప్రారంభించారు. రాధికకు వైద్యం వికటించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటిదాకా అధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యం కలిగించే అంశంగా పరిగణించవచ్చు. పలు ఆసుపత్రుల వద్ద బోర్డుల్లో పేర్కొన్న వైద్యులలో అత్యధికులు అక్కడ పని చేయటం లేదు. వారి పేర్లు పెట్టుకుని ఇతర వైద్యులతో ఆసుపత్రులను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా అనుభవం లేని వారు వైద్య సేవలు, శస్త్రచికిత్సలు చేస్తుండటంతో రోగుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.




## ఫిషరీస్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్

**టీ మీడియా, ఆగస్టు 8, ఆత్మకూర్ :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామంలో నేషనల్ అవార్డు గ్రహీత ఏటి ఆనంద్ అనే రైతు పొలంలో చేప పిల్లలను పెంచుతున్నాడు. పెబ్బేరు మండలంలోని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా ఆరేపల్లి గ్రామానికి చేరుకొని చేపలు ఎలా పెంచాలి, చేప పిల్లల ఉత్పత్తి ఎలా జరుగుతుంది, చేపలకు వచ్చే వ్యాధి, దానికి వాడవలసిన మందులు అనే రకరకాల విషయాలపై అవగాహన కల్పించారు.




## సన్‌షైన్ స్కూల్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు

**టీ మీడియా , ఆగస్టు 8 పెద్దపల్లి బ్యూరో:**



కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో గల సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా, హర్షోల్లాసంగా నిర్వహించబడ్డాయి. భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన అన్నా – చెల్లెలు మధ్య బంధాన్ని ప్రతిబింబించే ఈ పర్వదినాన్ని, పాఠశాల యాజమాన్యం అందమైన భావోద్వేగంతో విద్యార్థులకు సజీవంగా అనుభవింపజేసింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్‌లి రాఖీ పండుగకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. "రాఖీ కేవలం ఒక నూలు కాదు అది ప్రేమ, భద్రత, గౌరవం, బాధ్యతలకు సంకేతం. ప్రతి సోదరుడు తన చెల్లెలిని రక్షించే బాధ్యతను గుర్తుంచుకోవాలి. అలాగే ప్రతి చెల్లెలు తన అన్నకు ప్రేమను, విశ్వాసాన్ని కలిగించే బంధాన్ని నిలుపుకోవాలి," అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఇటువంటి పర్వదినాలు పిల్లల్లో భావోద్వేగాలను, సంస్కారాలను పెంపొందిస్తాయని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు అందరూ సంప్రదాయ వస్త్రధారణలో హాజరై, ఒక్కరికి ఒక్కరు రాఖీలు కట్టి పరస్పరంగా తమ అనుబంధాన్ని వ్యక్తపరిచారు. రాఖీ తయారీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, చిన్నచిన్న నాటికలు జరగడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పిల్లలకు రాఖీ తయారీ, రాఖీ యొక్క చరిత్ర, పండుగ వెనక ఉన్న పరంపరలు, నైతిక విలువల గురించి వివరంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి రాఖీ వేడుకలలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, తమ అన్నా-చెల్లెమ్మల మధ్య ప్రేమాభిమానాలను వ్యక్తపరిచే అవకాశాన్ని ఈ ఉత్సవం కల్పించింది. కార్యక్రమం ముగింపులో గ్రూప్ ఫోటోలు తీయడం, , ఉత్సాహంతో రోజును జరుపుకోవడం జరిగింది. ఈ రాఖీపర్వదినం విద్యార్థుల హృదయాలలో శాశ్వత జ్ఞాపకంగా నిలిచిపోయేలా చేసారు. సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ పాఠశాల విద్యార్థులలో నైతిక విలువలు, భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తు పౌరులను చక్కగా తీర్చిదిద్దడంలో ముందుంటోంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం నిహారిక, నరేష్, మమత, అంజుం ,శ్రీ లక్షిత, సుప్రియా, జోష్న, జెస్సి ,శ్రీజ, సుమలత ,లత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 8, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం చెల్లెపాడు గ్రామానికి చెందిన గోపాల సత్యమ్మ, కు సిఎం సహాయ నిధి నుండి మంజూరైన 17500/- రూపాయల చెక్కును మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి అందజేశారు. అనంతరం సత్యమ్మ, ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి మంత్రి జూపల్లి కృష్ణారావు, కి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మోహన్, పుల్లయ్య, కామిరెడ్డి, గంగన్న, వెంకటేశ్వర్లు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, తదితరులు, పాల్గొన్నారు.రి

## కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి

- కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు8,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకారి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగంకుమార్తె మధుపతి సంగీతకి రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీ సూపర్ ప్లాన్

- వృద్ధులకు టికెట్‌పై రాయితీ
- మంత్రికి మౌఖిక ప్రతిపాదన

**టిమీడియా, ఆగస్టు 8, హైదరాబాద్ బ్యూరో :**

బస్సు ప్రయాణికుల్లో వృద్ధులకు టికెట్?పై రాయితీ కల్పించేందుకు ఆర్టీసీలో చర్చ జరుగుతోంది. సంస్థ బస్సుల్లో ప్రయాణిస్తే వృద్ధులకు రాయితీ ఇచ్చే పథకాలు పొరుగు రాష్ట్రాల్లో ఇప్పటికే అమల్లో ఉంది. దీనిపై టీజీఎస్? ఆర్టీసీ తన ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి మౌఖికంగా తీసుకెళ్లినట్లు సమాచారం. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?ను త్వరలోనే కలిసి లిఖితపూర్వకంగా వివరించాలని ఆర్టీసీ అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. టికెట్ రాయితీ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమకు తిరిగి చెల్లించేలా ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు సమాచారం.

**అన్ని బస్సుల్లో అమలు**

వృద్ధులకు బస్ టికెట్లపై రాయితీ కల్పిస్తే ఆర్టీసీకి ప్రయాణికుల ఆదరణ పెరుగుతుంది. ఇప్పటికే బాలికలు, మహిళల ఉచిత ప్రయాణం కోసం ప్రభుత్వం, ఆర్టీసీ కలిసి మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నాయి. దీంతో నిత్యం 34 లక్షలకు పైచిలుకు బాలికలు, మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తున్నారు. అయితే ఈ పథకం ఆర్డినరీ, మెట్రో ఎక్స్?ప్రెస్? బస్సులకే పరిమితం. కేవలం తెలంగాణ వాసులకే వర్తిస్తుంది. అయితే వృద్ధులకు కల్పించే రాయితీని అన్ని రకాల బస్సులకు వర్తింపజేసే ప్రతిపాదన ఆర్టీసీలో ఉన్నట్లు తెలుస్తోంది.




**ఆ కారణంతోనే వృద్ధులకు టికెట్లపై రాయితీ**

మహాలక్ష్మి ప్రయాణాల టికెట్ల డబ్బు ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రావడానికి కాస్త సమయం పడుతోంది. ఈ కారణంగా ఉద్యోగులకు జీతాలు, డీజిల్, ఇతర ఖర్చులకు ఎప్పటికప్పుడు చెల్లించేందుకు సంస్థ కొంత ఇబ్బంది పడుతోంది. ఈ నేపథ్యంలో టికెట్ల ద్వారా నేరుగా వచ్చే ఆదాయాన్ని చెల్లించేందుకు అధికారులు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగానే వృద్ధులకు టికెట్?పై రాయితీ అంశాన్ని చర్చిస్తున్నట్లు సమాచారం.

**ప్రయాణికుల సంఖ్య పెంచే దిశగా ప్రయత్నాలు :**

మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పిస్తూనే, ప్రయాణికుల సంఖ్య పెంచే దిశగా ఆర్టీసీ అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. వీకెండ్స్? వస్తే ప్రయాణికుల సంఖ్య రెట్టింపవుతుంది. ఒకవైపు వృద్ధులకు టికెట్?పై రాయితీ యోచిస్తూ, మరోవైపు పండుగలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. దూర ప్రయాణాలు చేసే వారికి బస్?లో స్నాక్స్ అందిస్తున్నారు. దానికి ఛార్జీలను టికెట్లోనే కలుపుతున్నారు. పండుగలప్పుడు ప్రయాణాలు చేసేవారికి లక్కీడ్రా బాక్స్?లు పెట్టి, విలువైన కానుకలు అందజేస్తున్నారు. దానికి టికెట్? కచ్చితంగా ఉండాలి. ఇలా నిత్యం ప్రయాణికుల సంఖ్య పెంచేందుకు ఆర్టీసీ అధికారులు నూతన మార్గాలను వెతుకుతున్నారు.

**ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో రాయితీ అమలు**

ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో 60 ఏళ్లు దాటిన వారికి టికెట్?పై 25 శాతం రాయితీ కల్పిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో ఈ తరహా రాయితీ ఇస్తున్నారు. సీనియర్ సిటిజన్ వయసు, టికెట్?పై ఇచ్చే రాయితీ రాష్ట్రాలవారీగా వేర్వేరుగా ఉన్నాయి. ఆయా రాష్ట్రాల వారు వారి ప్రతిపాదనలు సంబంధించిన విధంగా పెట్టుకున్నారు. టీజీఎస్? ఆర్టీసీలో సగటున 57 లక్షల మంది ప్రయాణాలు చేస్తున్నారు. వృద్ధులకు రాయితీ కల్పిస్తే ప్రయాణికులు పెరుగుతారని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

## మత్స్య రైతుల కష్టాలు

**టీ మీడియా, ఆగస్టు 8 ,ఆత్మకూర్ :**





వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామంలో 37 ఎకరాల్లో దాదాపు 30 చేప పిల్లల చెరువులను నిర్మించి, జాతీయ అవార్డు తీసుకొని ప్రస్తుతం చేప పిల్లల చెరువులను చూస్తూ లబోదిబో అంటున్నాడు. గత ప్రభుత్వం చేప పిల్లల పెంపకం కోసం, వాటిని తెలంగాణలోని వివిధ రాష్ట్రాలకు ఎగుమతి చేసి వివిధ ఆయా రాష్ట్రాల్లో ఉన్న మత్స్య కార్మికులకు కెసిఆర్ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను ఇచ్చి, మత్స్యకారులను వారి కుటుంబాలను ఆదుకుంటూ ఉండేది. మత్స్యకారులకు సబ్సిడీ కూడా ఇచ్చేది గత ప్రభుత్వం. ఆదాయం అంతగా లేకున్నా జీవనం సాఫీగా సాగేది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ఇంతవరకు తెలంగాణలో ఒక్క చాపల లోడు కూడా ఎత్తలేదని, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయాల్సి వస్తుందని, నిర్వహణ భారం అధికమైందని, ఇతర రాష్ట్రాలలో చేప పిల్లల రేటు తక్కువగా ఉందని, రవాణా సౌకర్యం అధికంగా ఉందని, చేప పిల్లల సంరక్షణకు తన వద్ద 10 కుటుంబాలకు జీవనం అందిస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం వరి రైతులకు మద్దతు ధర ఎలా ఇస్తుందో మాకు మద్దతు ధర ఇచ్చి చేప పిల్లల విత్తనాలను కొనేది. గత ప్రభుత్వం లో మేము సబ్సిడీలు ఇచ్చిన బకాయిలు దాదాపు కోటి రూపాయలు రావాల్సి ఉందని ఆ బకాయిలు ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన అన్నారు. దీంతో మత్స్యకారులు మత్స్య పెంపకం దారుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, ప్రస్తుత మత్స్య శాఖ మంత్రి నియోజకవర్గం లోని మంత్రికి చాలా దగ్గరి వాళ్ళ పరిస్థితి ఈ విధంగా ఉంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక ఫిషరీస్ కాలేజీ వనపర్తి జిల్లాలో ఉందని, అక్కడ చదువుతున్న విద్యార్థులు చేప పిల్లల పెంపకం పై అవగాహన కార్యక్రమానికి విచ్చేసినప్పుడు ఆయన టీ మీడియా తో తన బాధ చెప్పుకున్నారు. మత్స్య పెంపకం దారులు ఆర్థిక ఇబ్బందులతో సంక్షోభంలో కూడుకుపోయామని, లాభాల బాట నుండి నష్టాల బాటలో పోతున్నామని నేషనల్ అవార్డు గ్రహీత ఏటి ఆనంద్ అన్నారు.

# మహబూబ్‌నగర్ దశ తిరిగేనా?

- వందల ఎకరాల్లో గుడిబండలో డ్రైపోర్టు?
- ఓడ రేవులకు అనుసంధానం

**టిమీడియా, ఆగస్టు 8, హైదరాబాద్ :**

పాలమూరులో సాగునీటి ప్రాజెక్టులతోపాటు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మహబూబ్?నగర్? జిల్లా అడ్డాకుల మండలం గుడిబండలో డ్రై పోర్టు ఏర్పాటునకు కసరత్తు జరుగుతోంది. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని గుడిబండ శివారు సర్వే నంబరు 118లోని సుమారు వంద ఎకరాలకు పైగా స్థలం ఉంది. ఈ భూముల్ని ఇటీవల తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) అధికారుల బృందం, ఎమ్మెల్యే మధుసూదన్?రెడ్డి పరిశీలించారు.ఓడ రేవులకు అనుసంధానంగా డ్రైపోర్టులు : వ్యాపార, వాణిజ్య కార్య కలాపాలు వేగంగా నిర్వహించేందుకు సరుకుల దిగుమతి, ఎగుమతుల్లో రవాణా ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఓడ రేవుల నుంచి వచ్చే సరుకును భారీ కంటైనర్లలో రోడ్డు, రైలు మార్గాల ద్వారా ఒక ప్రదేశంలో నిల్వ చేసి సకాలంలో గమ్యస్థానాలకు చేరవేసేందుకు వీలుగా డ్రై పోర్టులను, లాజిస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఓడ రేవులకు అనుసంధానంగా ఉండే డ్రైపోర్టుల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోంది. నౌకాశ్రయాలలోని రద్దీని తగ్గించడంతో పాటు



ఖర్చు, సమయం ఆదా అవుతుంది. తరలింపునకు మార్గం సుగమం అవుతుంది.అన్నింటికీ అనువైన ప్రాంతం: గుడిబండ గ్రామం నేషనల్? హైవే-44 కు కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ నుంచి హైదరాబాద్?కు వంద కిలోమీటర్లే. కర్నూలు, బెంగళూరు వెళ్లే మార్గం కూడా ఇదే. పైగా కర్ణాటకలోని రాయచూర్?కు వెళ్లే జాతీయ రహదారి - 167 కు సమీపంలో ఉండటంతో రవాణా సులభంగా చేసుకోవచ్చు. తెలంగాణ నుంచి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లేందుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంది. మహబూబ్?నగర్, మదనాపురం, దేవరకద్ర ప్రాంతాల నుంచి రైలు మార్గం కూడా అందుబాటులో ఉంది.ఆర్థికంగా, పారిశ్రామికంగా వృద్ధి : పరిశ్రమలు ఏర్పడితే స్థానికులకు ఉపాధి లభించడంతోపాటు ఆ ప్రాంతం ఆర్థికంగా, పారిశ్రామికంగా వృద్ధి చెందుతుంది. ఇక్కడ డ్రైపోర్టు రానుండటంతో యువతలో ఆశలు చిగురిస్తున్నాయి. పెద్ద ఎత్తున ఉపాధి లభించే అవకాశాలున్నాయి. దేవరకద్ర మండలం చౌదర్?పల్లి - బస్వాయిపల్లి వద్ద బ్రహ్మోస్? క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తుంది. అన్నీ అనుకూలించి ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే పాలమూరు ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.వలసలు అరికట్టవచ్చు : పాలమూరును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తేనే వలసలు అరికట్టవచ్చని దేవరకద్ర ఎమ్మెల్యే మదుసూదన్?రెడ్డి అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో డ్రైపోర్టు ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడి గుడిబండలో ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



## జిల్లా చైర్మన్గ అలువాల రాజేందర్ నియామకం

**టీ మీడియా,ఆగస్టు 8,పెద్దపల్లి:**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన అలువాల రాజేందర్ గతంలో మానవ హక్కుల సంఘం లో పని చేసిన తన సేవలను గుర్తించి మానవ హక్కులు,అవినీతి నిర్మూలన సంస్థ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,పెద్దపల్లి జిల్లా చైర్మన్ గా అలువాల రాజేందర్ ను శుక్రవారం నియమించడం జరిగింది.గుండారెడ్డి మల్లికార్జున్ రెడ్డిమాట్లాడుతూ...సమాజం పట్ల మానవ హక్కుల పట్ల చట్టాల పట్ల అవగాహన ఉన్నటువంటి రాజేందర్ కు చైర్మన్ పదవి బాధ్యత అప్పగించడం జరిగిందని మానవ హక్కుల పట్ల, అవినీతి నిర్మూలన జరగకుండా పోరాడాలని కోరారు.ఈ సందర్భంగా అలువల రాజేందర్ మాట్లాడుతూ..తనకు గతంలో వివిధ పదవి బాధ్యతలు అప్పగించడం జరిగిందని,మానవ హక్కుల పట్ల చట్టాల పట్ల కూడా యాంటీ కరప్షన్ విషయంలో కూడా ముందుండి బాధ్యతాయుతంగా పనిచేయడం జరిగిందని,పెద్దపెల్లి జిల్లా చైర్మన్ గా పదవి బాధ్యతలు అప్పగించినందుకు గాను కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సమాజం పట్ల,మానవ హక్కుల పట్ల,చట్టాల పట్ల,అవినీతి నిర్మూలన,నిర్మూలనే ధ్యేయంగా ముందుకు వెళ్తానని తెలియజేయడం జరిగింది.

## శ్రీవాణి పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్

**టీ మీడియా ,ఆగస్టు 8 ,ఆత్మకూరు:**



ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ లో రేపటి రాఖీ పౌర్ణమి సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నేటి వరలక్ష్మీ వ్రతం ప్రత్యేకతను, రాఖి పండుగ ప్రత్యేకతను తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులకు రాఖీలు కట్టించి నేను నీకు రక్ష,నువ్వు నాకు రక్ష,మనందరం దేశానికి రక్ష అంటూ ఆనందంగా పాఠశాల బాలికలు,బాలురకు రాఖీలు కట్టి ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి లతా, టి.గంగాధర్, విపి అభిలాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.రక్షా బంధన్ ను విస్తృతంగా రాఖీ అని పిలుస్తారు, ఇది తోబుట్టువుల మధ్య విడదీయరాని బంధాన్ని జరుపుకునే పవిత్రమైన పండుగ. ఇది సోదరులు మరియు సోదరీమణుల మధ్య అందమైన సంబంధాన్ని సూచిస్తుంది. రాఖీ పండుగ సందర్భంగా, సోదరీమణులు తమ సోదరుల మణికట్టు చుట్టూ రాఖీ అని పిలువబడే పవిత్రమైన దారాన్ని కడతారు, సాంప్రదాయకంగా కుటుంబ వ్యవహారం అయినప్పటికీ, పాఠశాలలో రాఖీ వేడుకలు విద్యార్థులలో స్నేహం మరియు ఐక్యతను పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ప్రేమ రక్షణకు చిహ్నం ఈ రాఖీ.ఈ రాఖీలు విద్యార్థులు సానుభూతి, గౌరవం మరియు స్వంత భావనను పెంపొందించుకునే వాతావరణాన్ని సృష్టిస్తాయి అని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్?

**- అమెరికా సుంకాల వేళ కీలక చర్చలు**

**టీ మీడియా ,ఆగస్టు 8,ఢిల్లీ బ్యూరో:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాలు మోపిన వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో, ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. తాజా పరిణామాలపై ఇరువురు నాయకులు చర్చించారు. ఉక్రెయిన్‌తో యుద్ధంపై తాజా పరిణామాలను పుతిన్ వివరించగా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ప్రధాని సూచించారు. భారత్ శాంతివైపు ఉందన్న వైఖరిని మోదీ పునరుద్ఘాటించారు. ఇదే సమయంలో రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రష్యా అధ్యకుడు పుతిన్‌తో ఫలప్రదమైన సంభాషణ జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిపై సమీక్ష జరిపామని తెలిపారు. ఈ ఏడాది చివర్లో పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నానని రాసుకొచ్చారు. ఇప్పటికే బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా, ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇరుదేశాలపై అమెరికా 50 శాతం సుంకాలు విధించటంతో ఇరు దేశాధినేతలు ఏం మాట్లాడుకున్నారన్న దానిపై ఆసక్తి నెలకొంది.



**భారత్‌లో పర్యటించనున్న పుతిన్**

మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ త్వరలో భారత్‌కు రానున్నారు. ఈ ఏడాది చివర్లో ఆయన పర్యటన ఉండనుందని, దీనికి సంబంధించిన తేదీల ఖరారుపై కసరత్తు చేస్తున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్ వెల్లడించారు. రష్యా పర్యటనలో ఉన్న దోభాల్, గురువారం రష్యా భద్రతామండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో సమావేశమైన అనంతరం ఈ ప్రకటన చేశారు. మరోవైపు అధ్యక్షుడు పుతిన్‌తోనూ దోభాల్ సమావేశమయ్యారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్?పై 25శాతం విధించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్. అనంతరం ఇటీవల దీనిని మరో 25శాతం టారిఫ్?లను పెంచారు. వాణిజ్య చర్చలు కొనసాగుతుండగానే మొత్తంగా భారత్? దిగుమతులపై అమెరికా 50శాతం సుంకాలు విధించింది. మొదట విధించిన సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా, అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. కాగా, అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ తేల్చి చెప్పారు. ఎంత మూల్యమైనా చెల్లించేందుకు తాను సిద్ధమేనని స్పష్టం చేశారు.



## కృత్రిమ కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ రాహుల్ రాజ్

**టీ మీడియా,ఆగస్టు 8,మెదక్ :**

ఎరువులు కుత్రిమ కొరత సృష్టించద్దని,డిమాండ్‌కు అనుగుణంగా నిలువలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆగ్రో రైతు సేవా కేంద్రంను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. డిమాండ్‌కు అనుగుణంగా ఉన్న నిలువలను పరిశీలించారు. స్టాక్ వివరాలను, ఆన్‌లైన్ తదితర వివరాలను డీలర్లు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్‌కు అనుగుణంగా జిల్లాలో తగినన్ని ఎరువులు, విత్తనాలు ఉన్నాయని కొంతమంది కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులతో స్వయంగా మాట్లాడుతూ వారికి కావాల్సిన సమాచారాన్ని అందించారు. కల్తీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన, ప్రభుత్వం సూచించిన ప్రకారం సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ సిబ్బంది క్రమం తప్పకుండా సంబంధిత అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన స్పెషల్

# డిఎస్‌సి ప్రకటించాలి

- ఆదివాసీ యువగళం జాతా ముగింపు
- పాడేరు ఐటిడిఎ వద్ద గోచీలతో మహాధర్నా



**టీ మీడియా ,ఆగస్టు 8,అల్లూరి జిల్లా :** తాము అధికారంలోకి వస్తే జిఒ-3కు ప్రత్యామ్నాయ జిఒ తీసుకువస్తామని ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీని నేడు చంద్రబాబు నిలబెట్టుకోవాలని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా చైర్మన్ కె.కాంతారావు డిమాండ్ చేశారు. ఆదివాసీలకు శత శాతం రిజర్వేషన్‌పై శనివారం ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిఎం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. షెడ్యూల్డ్ ఏరియాలోని ఉద్యోగాలన్నీ ఆదివాసీలకు చెందేలా శత శాతం రిజర్వేషన్ చట్టం చేయాలని ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యాన ఈ నెల ఒకటి నుంచి సాగిన ఆదివాసీ యువగళం జీపుజాతా శుక్రవారం పాడేరులో ముగిసింది. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట గోచీలతో మహాధర్నా నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి ఐటిడిఎ వరకు గోచీలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఎ గేటు ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఐటిడిఎ పిఒ లేకపోవడంతో పాడేరు సిఐ దీనబంధు కలుగజేసుకుని ఎపిఒ వెంకటేశ్వరరావును మహాధర్నా వద్దకు తీసుకు వచ్చి నాయకులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. తమ డిమాండ్లను నెరవేర్చాల్సిందేనని ఆందోళనకారులు పట్టుబట్టారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నాను కొనసాగించారు. అనంతరం కలెక్టర్‌కు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా అప్పలనర్స, కాంతారావు మాట్లాడుతూ.. మెగా డిఎస్‌సిలోని షెడ్యూల్డ్ ఏరియా పోస్టుల మినహాయింపునకు టిఎసిలో తీర్మానం చేసి గవర్నర్‌కు సిఫార్సు చేయాలని కోరారు. మెగా డిఎస్‌సితో ఆదివాసీ నిరుద్యోగులకు తీరని నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల ఉద్యోగాల రక్షణకు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ ధర్మన్న పడాల్ అధ్యక్షత వహించారు. ఈ మహా ధర్నాకు పాడేరు ఏజెన్సీ నలుమూలల నుంచి ఆదివాసీ యువత, నిరుద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్పెషల్ డిఎస్‌సి సాధన కమిటీ, ఆదివాసీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గన్నారు.

## కమిషన్ వెబ్‌సైట్‌లో

# కానరాని ఓటర్ల వివరాలు

**-రాహుల్‌గాంధీ ఆరోపణల నేపథ్యంలో రాష్ట్రంలో చర్చ**




**టీ మీడియా ,ఆగస్టు 8,అమరావతి బ్యూరో :** ఓట్ల చోరీ ప్రజాస్వామ్యంపై దాడి అంటూ లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంపై ఆరోపణలు గుప్పిస్తున్న వేళ రాష్ట్రంలో కూడా ఓటర్ల లిస్టులు, ఓటర్ల గల్లంతులనే అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అంతే కాకుండా శుక్రవారం బెంగళూరులో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ఓటర్ల వివరాలు ఎన్నికల కమిషన్ సైట్‌లో కనబడటం లేదని మరోసారి ఆరోపణలు చేశారు. ఇదే సందర్భంలో రాష్ట్రానికి చెందిన ఓటర్లు, రాజకీయపార్టీలు ఎన్నికల క మిషన్ వెబ్‌సైట్‌ను శుక్రవారం సందర్శించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇసిఐ సైట్‌లో ఆంధ్రప్రదేశ్ పేరుపై క్లిక్ చేస్తే పోలింగ్‌బూత్, ఓటర్ల వివరాలు, మొత్తం ఓటర్ల సంఖ్య లాంటి వివరాలు కనబడాల్సి ఉండగా ఆయా వివరాలు ఆ సైట్‌లో కనబడటం లేదు. అంతే కాకుండా సైట్ ఓపెన్ చేసి లింక్ టు పిడిఎఫ్ ఇ- రోల్ అని ప్రెస్ చేస్తే అన్ని రాష్ట్రాల పేర్లు స్క్రీన్‌పై కనబడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ చేస్తే వెంటనే సర్వీస్ అన్‌వేలబుల్ అని దర్శనమిస్తోంది. పార్లమెంట్‌లో విపక్షనేత ఓటర్ల అవకతవకలు, ఒకే ఇంటి నెంబర్‌పై అనేకమంది ఓటర్లగా చేర్పులు, మహారాష్ట్రలో పోలింగ్ సమయం చివర్లో లక్షలాది మంది ఓట్లు పోలయ్యాయంటే పదునైన విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర విషయానికి వస్తే 2024 శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ సమయం ముగిసిన తర్వాత కూడా అర్ధరాత్రి వరకు అనేక పోలింగ్ స్టేషన్లలో ఓట్లు పోలైన సంగతి పాఠకులకు విధితమే. విపక్షనేత ఆరోపణలు సందిస్తున్న వేళ రాష్ట్రానికి చెందిన ఓటర్ల వివరాలు సైట్‌లో దర్శనమివ్వకపోవడంతో పలువురు ఇదేమీ చోద్యమంటూ పెదవి విరుస్తున్నారు.